
**కథ**

# నీ లేఖ కోసం



**"శ్రీకాంత్! అన్నం వడ్డించాను. చల్లారిపోతోంది" అది మూడోసారి తల్లి కేకేయడం. తన గదిలో పడుకున్న శ్రీకాంత్‌కి లేవాలన్పించటం లేదు.**

మనసంతా అశాంతిగా చిరాగ్గా ఉంది. దేని మీదా దృష్టి నిలవడం లేదు. ఎవరితోనూ మాట్లాడాలని లేదు. నీలిమ మీద మహా కోపంగా ఉంది.

కొత్తగా పెళ్లయింది. ఆమాత్రం బుద్ధి ఉండక్కర్లేదూ! వెళ్లిన వెంటనే ఫోన్ చేయాలని తెలియదూ? నిన్ననగా వెళ్లిన మనిషికి ఇంతవరకూ ఫోన్ చేసేందుకు సమయమే దొరకలేదా? పుట్టింటి వాళ్లని చూడగానే మొగుడిని మరిచిపోవడమేనా? ఆ తీయని కబుర్లు కురిపించే అనురాగం అంతా ఇక్కడే... వాళ్లవాళ్లని చూడగానే ఆ లోకంలో పడిపోయి ఉంటుంది.

ఛ...ఛ... తనేమో ఇక్కడ పిచ్చివాడిలా ఆమె ఫోన్‌కాల్ కోసం పడిగాపులు గాస్తున్నాడు.

ఉక్రోషంగా లేచి డైనింగ్ టేబుల్ దగ్గరకి వెళ్లాడు. తల్లి వడ్డిస్తుంటే కోపంతో రోజుకన్నా కాస్త ఎక్కువే లాగించి మరీ బయటకి వెళ్లాడు.

మాటిమాటికీ ఆమె ముద్దుముఖమే గుర్తుకి వస్తుంది. నవ్వినప్పుడు అలవోకగా కనిపించే దొంతరపళ్లు - అలవాటుగా పెట్టుకునే నిలువు బొట్టు...ఏదైనా కొత్త విషయం చెపితే అవునా అనే ఊతపదం.. అత్తగారికి వంటసాయం చేస్తున్నప్పుడు సన్నని నడుము చుట్టూ దోపుకునే పైట చెంగు...

ఛ...వచ్చి నెలరోజులైందో లేదో మనసు మీద ఇంత ముద్ర వేయాలా? నెల రోజుల క్రితం ఆమెవరో తనెవరో... ఇప్పుడేమో ఆమె వెళ్తూ వెళ్తూ తనలోని చైతన్యమంతా తీసుకు వెళ్లినట్లుగా అనిపిస్తోంది.

పోనీ ఆ ఫోనేదో ఇక్కడ్నుంచే చేద్దామంటే మామగారు వాళ్లు ఈ మధ్యనే ఇల్లు మారారు. ప్రస్తుతం ఫోన్ లేదు. ఆమె చేస్తేనే తప్ప తను చేసే అవకాశం లేదు.

చాలా విసుగ్గా చిరాగ్గా అనిపించి ఫ్రెండ్స్‌తో కాసేపు గడిపి రావాలని లేచి షర్టు వేసుకున్నాడు. అతడి నిరీక్షణ ఆ రోజు ఫలించలేదు. ఫోన్ రాలేదు. ఏ ఎస్.టి.డి. వచ్చినా ఆత్రంగా తీయడం, ఆమె కాల్ కాకపోవడం కొండంత ఆశాభంగం.

మూడవ రోజు అతడి కోపం నషాళానికి అంటింది. ఫోన్ కోసం ఎదురు చూడడం మానేసి మౌనంగా తన పనులు చేసుకోసాగాడు.

ఫోన్ కాల్ వచ్చినా తీసుకోవడం మానేశాడు. ఆమెపై వచ్చిన కోపాన్ని ఆధారంగా చేసుకొని సెల్ఫ్‌కంట్రోల్ ప్రాక్టీస్ చేయడం ప్రారంభించాడు.

ఇంట్లో వాళ్లు అతడి వైఖరి గమనించి మొదట ఆశ్చర్యపోయినా తర్వాత సంగతి అర్థం చేసుకుని తమలో తామే ముసిముసి నవ్వులు నవ్వుకోసా

**శివల పద్మ**

గారు.

ఆ రోజు శ్రీకాంత్ బయటకు వెళ్తుండగా పోస్ట్ మాన్ ఒక కవరు అందించాడు. కవరు నిండుగా బరువుగా ఉంది. పరిచయం ఉండీ లేనట్లు కనిపిస్తున్న దస్తూరి! పేరు తనదే...

కవరు చించబోతుండగా సంభ్రమంతో కూడిన ఓ భావం నిలువెల్లా కదలాడింది.

'ఎస్...ఇది. ఆమె దస్తూరే...'

ఆ ఆలోచన రాగానే ఆత్రంగా కాగితాలు బయటకు లాగాడు.

''నా ప్రియాతి ప్రియమైన మీకు,''

జీవితంలో మొదటిసారి చూస్తున్న ఆ సంబోధన నిలువెల్లా పులకరింప జేసింది.

''నా ఫోన్ రాలేదన్న కోపంలో బుంగమూతితో ఉన్న మీ ముఖం ఊహించుకుంటే భలే ముద్దొచ్చేస్తోంది! ఏం లాభం? చాలా దూరంలో ఉన్నాను... లేకపోతేనా?

అవునూ...అన్నిసార్లు ఫోన్ చేయమని చెప్పారే గానీ ఒక్కసారీ లెటర్ రాయమనలేదేం?

మనసు పొందే మధురమైన అనుభూతుల్లో ఒకటి మనకిష్టమైన వాళ్లు మన కోసం రాసే లేఖను చదువుకోవడం!

'వెళ్లగానే ఉత్తరం రాయి' అనే మాట ఎంత తక్కువైంది అంటే ఆ స్థానంలో 'వెళ్లగానే ఫోన్ చేయి' అనడం అలవాటైంది అందరికీ.

ఒక ప్రణయలేఖ అందించే మధుర భావన ఒక ఫోన్ కాల్ ఎప్పటికీ ఇవ్వలేదు.

నాకు మీరు ఫోన్ చేస్తే పదినిమిషాలు మాట్లాడి పెట్టేస్తాను. అదే లెటర్ రాస్తే...

అందంగానే ఆత్రంగా చదువుకుంటాను.

మంచంమీద కూర్చుని దిండు మీద పెట్టుకుని మరోసారి చదువుతాను.

పెరట్లో నూతిగట్టు మీద కూర్చొని ఇంకోసారి చదువుకుంటాను.

సాయంత్రం వేళ డాబా పిట్ట గోడ మీద కూర్చుని ఇంకోసారి చదువుకుంటాను.

చదువుకున్న ప్రతీసారీ అక్షరాలు నన్ను పలకరిస్తాయి! మీరు నా ఎదురుగా ఉన్న అనుభూతిని కలిగిస్తాయి. మీ మనసు నుంచి నేరుగా ఆ కాగితం మీద జాలువారిన ఆ భావాలు నా చేతుల్లోకి చేరి నా హృదయాన్ని స్పృశిస్తాయి.

ఈ లేఖలోని ప్రతీ అక్షరమూ నా కోసమేనన్న భావన నన్ను నిలువెల్లా పులకరింప చేస్తుంది. మూడు నిమిషాల ఫోన్‌కాల్‌లో ఇంత మాధుర్యం ఉంటుందా?

మాటల్లో చెప్పలేని ఎన్నో భావాలకు అక్షరాలతో ఆకృతినివ్వవచ్చు.

ఒక్కసారి ఇది చూడండి-

ఏకాంతం ఎందుకు
నీ తలపుల కోసం కాకపోతే
నిశ్శబ్దం ఎందుకు
మనసారా నిను తలచేందుకు కాకపోతే
చిరుగాలి ఎందుకు
నా హృదయం నీకు తెలిపేందుకు కాకపోతే
విరహాలు ఎందుకు
మరింత వలచేందుకు కాకపోతే?

ఈ భావాన్ని మీ ఎదురుగా కూర్చుని ఏ మాటల్లో నన్ను చెప్పమంటారు?

జీవితం అనేది చిన్న చిన్న ఆనందాల కలయిక! యాంత్రిక జీవనానికి అలవాటు పడి మనకు తెలియకుండానే మన మనసు కోరుకునే ఎన్నో చిన్న చిన్న కోరికలను అలక్ష్యం చేస్తాం. కాదంటారా?

ఇదే లేఖ నా యాభయ్యవ ఏట మీకు రాయగలనా? ఈ వయసులో ఉండే ఈ అనుభూతులను యాంత్రికత పేరుతో దూరం చేసుకుంటే ఈ మనసూ వయసూ రెండూ మళ్లీ రావుగా.

## కాలక్షేపం

భార్యాపిల్లలతో కలిసి హాయిగా ఎంజాయ్ చేయాలని ఏ వృత్తిలో వారికైనా ఉంటుంది. అందులోనూ సినిమా రంగంలో వారైతే కృత్రిమ ప్రపంచంలో ఉన్నా కాసేపు ఫ్యామిలీ గురించి ఆలోచిస్తారు. కోయీ మిల్‌గయా చిత్రం తర్వాత దాదాపు ఖాళీగా ఉన్న హృతిక్‌రోషన్‌ని పలకరిస్తే ఎంతో హ్యాపీగా ఉన్నానంటున్నాడు. 'ఇప్పుడు షూటింగ్‌ల సందడి తక్కువగా ఉంది. ఎక్కువ టైంని సుజానేతో గడుపుతున్నాను. ఏడాదికి కొన్నిరోజులు ఇలా గడపడం ఎంతో ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని ఇస్తుంది'అంటున్నాడు హృతిక్.



ఏ వయసులో ఆ అనుభూతులని గుండెల్లో పదిలపరుచుకోవాలి. ఆ తర్వాత దశలో ఈ అనుభూతులే మొగలి రేకుల పరిమళంలా మనసుని చుట్టుకొని జీవితాంతం సౌరభాలను వెదజల్లుతూనే ఉంటాయి.

కనుక దయ చేసి ఈ మధురమైన కాలాన్ని ఇలా జారిపోనివ్వకండి. కాస్తంత ఎమోషన్ ఫ్లేవర్ కలిపి వీటిని శాశ్వతం చేయండి.

రోజంతా మీకు తీరుబడి లేకపోతే ఏ చిరు వెన్నెల రాత్రో ఆరుబయట కూర్చుని నాలుగు వాక్యాలు నా కోసమే రాయండి. జీవితాంతం అపురూపంగా దాచుకుంటాను.

ఈ జ్ఞాపకాలే నా జీవన సంధ్యలో నన్ను సాగనంపే నేస్తాలు.!

మీ లేఖకై వెయ్యి కళ్లతో ఎదురుచూస్తూ-
మీ నీలిమ.